జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 23-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు..

**నల్గొండ జులై 22,(ప్రజా జ్యోతి ):** నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ టూ టౌన్ సీఐ కె.ఆదిరెడ్డి, ఎస్ఐ డి.సైదాబాబు ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి అపరేషన్ మిడ్‌నైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లగొండ టూ టౌన్ పరిధిలోని పలు కాలనీల్లో, రోడ్ల వెంట, పలు కూడళ్లలో మెరుపు గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేశారు...

మిగతా 2లో...

- చౌటుప్పల్ మండలం లో జోరుగా అక్రమ 'వెంచర్'ల దందా
- నిబంధనలకు నీళ్లు వదులుతున్న రియల్ వ్యాపారులు
- కొయ్యలగూడెంలో 'వక్ఫ్ బోర్డు' భూమిలోనే ప్లాట్ల విక్రయం

**చౌటుప్పల్, జూలై 22 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమాలకు తెరలేపుతున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. హెచ్ఎండీఏ లేదా డీటీసీపీ అనుమతులు పొందాలనే కనీస నిబంధనలను పక్కనబెట్టి ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కొంతమంది వ్యాపారులు లేఅవుట్ అనుమతులు లేకుండానే రోడ్లు వేసి, అమాయక ప్రజలకు ప్లాట్లను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 2లో...




# అనుమతులొద్దు... ఆమోదాలొద్దు...



# బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి జులై 22(ప్రజాజ్యోతి):** మహిళ సంఘాల వారు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ లింకేజీ డిపిఎం సోమయ్య తెలిపారు.గురువారం తిర్మలాపురం గ్రామంలో మహిళ సంఘాల లీడర్లతో బ్యాంకు రుణాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రుణ అవకాశాలను సద్విని యోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మహిళ సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి గుర్తింపు,గౌరవం ఉండేందుకే ప్రభుత్వం బ్యాంకు నుండి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. సంఘాల్లో ఉన్న ప్రతి మహిళ ఒక్కరూపాయి వడ్డీతో వచ్చే రుణాలు సద్వి నియోగం చేసుకొని వ్యాపారాల్లో రాణిం చాలని కోరారు. చింత పల్లి మండలంలో అన్ని గ్రామాల్లో మహిళా సంఘాలల్లో సభ్యులై వారు సీసీఎల్ రుణా లు పొందవచ న్నారు. సీసీఎల్ ద్వారా అందిస్తున్న రుణాలను వివిధ వ్యాపారాలకు పెట్టువడిగా పెట్టుకొని ప్రతి నెల వాయిదాల చొప్పున చెలించాలన్నారు.సీసీఎల్ రుణాలను 5నెలల వరకు చెలించిన సంఘాల వారు మళ్ళీ కొత్త రుణాలు పొందవచ్చని మహిళలకు అవగాహన కల్పించారు. ఇలా తక్కువ వడ్డీతో ఇచ్చే బ్యాంకు ఇచ్చే రుణాలను మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం నరసింహ,సీసీ రమేష్,విఓఏ జ్యోతి,అధ్యక్షులు సునీత,నర్సమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టుపై భగ్గుమన్న కాంగ్రెస్

- చింతలపాలెం, దొండపాడులో దిష్టిబొమ్మల దహనం



**చింతలపాలెం,జూలై 22 (ప్రజాజ్యోతి):** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చింతలపాలెం మండల కేంద్రంతో పాటు దొండపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

మిగతా 3లో...

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి "యువతే శక్తి"




భూదాన్ పోచంపల్లి, జూలై 22(ప్రజాజ్యోతి): మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో తొలి సంవత్సరం బీటెక్ విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా "మాదక ద్రవ్యాల నివారణ– చట్టపరమైన పర్యవసానాలు" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సహాయక సూపరింటెండెంట్లు సీహెచ్. సాయి శ్రీకాంత్, ఎం. సాయి రామ్, బెజవాడ లింగారావు, అహిజ కొల్లు మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు, నైతిక విలువలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఎండిపిఎస్ చట్టంలోని నిబంధనలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ ఆధారిత డ్రగ్స్ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వి. దాసేశ్వరరావు, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యశోద మలక్పేట అరుదైన చికిత్సతో ఎండోస్కోపీ ద్వారా మహిళలను రక్షించారు

**డా. కిషన్ నున్నవత్ ఆధ్వర్యంలో విజయవంతమైన 'పోయం' ప్రక్రియ ఆహారం మింగలేని సమస్యకు అత్యాధునిక పరిష్కారం**

**అకాలేషియా కార్డియాపై ఆధునిక ఎండోస్కోపిక్ చికిత్స**




నల్గొండ జులై 22,(ప్రజా జ్యోతి ): ఆహారం మింగడంలో ఇబ్బంది, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం, బరువు తగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దని మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ కిషన్ నున్ వస్త సూచించారు. బుధవారం నల్లగొండలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నల్గొండకు చెందిన 52 ఏళ్ల మహిళకు ఈ వ్యాధిని గుర్తించిన వైద్యులు, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. కిషన్ నున్నావత్ నేతృత్వంలో అత్యాధునిక పెర్-ఒరల్ ఎండోస్కోపిక్ మయోటమీ (పి.ఓ.ఇ.ఎం) చికిత్సను విజయవంతంగా నిర్వహించి రోగి ప్రాణాలను కాపాడమని అన్నారు. ఆహారం మింగడంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే డాక్టర్లు సంప్రదించాలని సూచించారు. అనంతరం రోగి పూర్తిగా కోలుకుని సాధారణంగా ఆహారం తీసుకుంటున్నట్లు తెలిపారు. అకాలేషియా కార్డియాకు పి.ఓ.ఇ.ఎం విధానం ద్వారా తక్కువ నొప్పి, త్వరగా కోలుకోవడం, ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండాల్సి రావడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు. ఆహారం మింగడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే గ్యాస్ట్రోఎంటరాలజిస్టును సంప్రదించాలని సూచించారు. యశోదా హాస్పిటల్స్‌లో ఆధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ సేవలతో క్లిష్టమైన జీర్ణాశయ సంబంధిత వ్యాధులకు ప్రపంచ స్థాయి చికిత్స అందిస్తున్నామని అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. తక్కువ ఖర్చులోనే యశోద హాస్పిటల్ లో అన్ని రకాల రోగులకు ట్రీట్మెంట్ అందిస్తున్నామని ప్రజలకు అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు ఈ సమావేశంలో హాస్పిటల్స్ డాక్టర్ చికిత్స పొందిన మహిళ మరియు ఇన్చార్జి వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు





నల్గొండ జులై 22,(ప్రజా జ్యోతి ): నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ టూ టౌన్ సీఐ కె.ఆదిరెడ్డి, ఎస్ఐ డి.సైదాబాబు ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి ఆపరేషన్ మిడ్‌నైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్లగొండ టూ టౌన్ పరిధిలోని పలు కాలనీల్లో, రోడ్ల వెంట, పలు కూడళ్లలో మెరుపు గస్తీ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న సుమారు 25 మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం మద్యం సేవించిన వారికి ఈపీటీ కేసులు నమోదు చేశారు. విద్యార్థులు, మైనర్ బాలుర తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం నల్లగొండ టూ టౌన్ సీఐ కె.అదిరెడ్డి మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఏమాత్రం ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి ప్రతి వీధిలో తనతోపాటు ఎస్ఐలు పెట్రోలింగ్ నిర్వహిస్తారని చెప్పారు. కారణంగా లేకుండా కూడల్లో రాత్రి వేళల్లో తిరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పోలీస్ సిబ్బంది షకీల్, రామలింగయ్య, రాజు, బాలకోటి, సతీష్ పాల్గొన్నారు.

# అనుమతులొద్దు.. ఆమోదాలొద్దు

- **చౌటుప్పల్ మండలం లో జోరుగా అక్రమ 'వెంచర్'ల దందా**
- **నిబంధనలకు నీళ్లు వదులుతున్న రియల్ వ్యాపారులు**
- **కొయ్యలగూడెంలో 'వక్ఫ్ బోర్డు' భూమిలోనే ప్లాట్ల విక్రయం**





చౌటుప్పల్, జూలై 22 ( ప్రజా జ్యోతి ): చౌటుప్పల్ మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమాలకు తెరలేపుతున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే వెంచర్లు ఏర్పాటు చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు. హెచ్ఎండీఏ లేదా డీటీసీపీ అనుమతులు పొందాలనే కనీస నిబంధనలను పక్కనబెట్టి ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కొంతమంది వ్యాపారులు లేఅవుట్ అనుమతులు లేకుండానే రోడ్లు వేసి, అమాయక ప్రజలకు ప్లాట్లను అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ, నిషేధిత భూముల్లో సైతం వెంచర్లు వెలుస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.

**వక్ఫ్ బోర్డు భూమిపై రియల్టర్ల కన్ను**

తాజాగా కొయ్యలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రియల్టర్ల అక్రమ దందా వెలుగుచూసింది. గ్రామంలోని సర్వే నంబర్లు 520, 521, 522 పరిధిలోని దాదాపు 2 ఎకరాల 10 గుంటల 'వక్ఫ్ బోర్డు' భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూట్లు పొడుస్తూ ప్లాట్లు విక్రయిస్తుండటంతో స్థానికంగా నిరసన వ్యక్తమవుతోంది.

**అక్రమవెంచర్‌ను అడ్డుకోవాలి : పిల్లల మర్రి సాయికుమార్**

కొయ్యలగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 520, 521, 522లలో ఉన్న 2 ఎకరాల 10 గుంటల బుక్స్ బోర్డు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ లేఅవుట్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, విక్రయాలను నిలిపివేయాలని కోరుతూ డిపిఓకి వినతిపత్రం సమర్పించాం. అమాయక ప్రజలు మోసపోకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**అనుమతులు లేని వెంచర్లపై కఠిన చర్యలు: ఆర్ఐ రాంరెడ్డి**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసే లేఅవుట్లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు వేసి, లేఅవుట్ ఆమోదం లేకుండా ప్లాట్ల విక్రయాలు జరిపితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు. బాధ్యులపై కేసులు నమోదు చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. ప్రజలు కూడా ప్లాట్లు కొనుగోలు చేసే ముందు అన్ని రకాల ప్రభుత్వ అనుమతులు, సర్వే నంబర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. ఎలాంటి అనుమతులు లేని నాన్-లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసి భవిష్యత్తులో ఇబ్బందులు పడకూడదు. అమాయక ప్రజలను మోసగించే అక్రమ లేఅవుట్‌దారులపై కఠిన చర్యలు తప్పవు."



## వీధి కుక్కల దాడిలో గేదె మృతి

### రూ.50 వేల నష్టం.. కన్నీరు మున్నీరవుతున్న రైతు



**చౌటుప్పల్, జూలై 22 (ప్రజా జ్యోతి):** దేవలమ్మ నాగారం గ్రామంలో వీధికుక్కలు రెచ్చిపోయాయి. పశువుల కొట్టంలో కట్టివేసి ఉన్న పాలిచ్చే గేదెపై గుంపుగా దాడి చేసి దారుణంగా చంపేశాయి.రైతు పిన్నింటి యాదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం తన గేదెను పశువుల కొట్టంలో కట్టివేసి వెళ్లారు. బుధవారం ఉదయం వెళ్లి చూసేలోపే వీధికుక్కలు గేదెపై విరుచుకుపడ్డాయి. గేదె మెడ, కడుపు, చెవుల భాగాలపై తీవ్రంగా కొరకడంతో విపరీతమైన రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందింది.తన జీవనాధారమైన పాలిచ్చే గేదె చనిపోవడంతో దాదాపు రూ.50 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు యాదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బాధితుడిని ఆదుకోవాలని, గ్రామంలో తీవ్రంగా ఉన్న కుక్కల బెడదను అరికట్టేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు,గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రంధాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేస్తా

### యాదాద్రి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ



**భువనగిరి,జూలై 22 (ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ, సంస్థ సెక్రటరీ సుధీర్ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ రివ్యూ మీటింగ్ కి వివిధ గ్రంధాలయాల నుండి వచ్చిన వారితో,గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ శాఖల నుండి వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గుండాల శాఖ, గ్రంథాలయం నూతన భవనం నిర్మాణం పూర్తి కా వస్తున్నం దున త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని అన్నారు . అదే విధంగా,శాఖ గ్రంథాలయం రామన్నపేటకు వలిగొండ కు మరియు, తుర్కపల్లి లో గ్రంథాలయాలనూతన భవన నిర్మానానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో, మరియు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరగా అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను సందర్శించడానికి వస్తానని అన్నారు.ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిని ఖచ్చితంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శి ఎస్ వంశీ కృష్ణ కి స్వాగతం పలుకుతూ.బదిలీ పై వెళుతున్న కార్యదర్శి ఎం.సుధీర్ కి వీడుకోలు పలకటం జరిగిందని బదిలీలు సహజమని ఇన్ని రోజులు కార్యదర్శి గా పనులు నిర్వహించిన సుధీర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రతే అందరికీ శ్రీరామరక్ష!

### - ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి- సీఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్, జూలై 22 (ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే ఏకైక మార్గమని చౌటుప్పల్ సీఐ జి. మన్మధ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎంజేపీటీ పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.?ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే సమయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్ డ్రైవర్లు సీటుబెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగే మెజారిటీ ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు రహదారి నిబంధనలు, ప్రమాదాల నివారణ చర్యలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిగూడెంపోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కోదాడ డిఎస్పి

### - శ్రీనివాస్ రెడ్డి

**నడిగూడెం, జులై22, ప్రజా జ్యోతిః** పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా బుధవారం నడిగూడెం పోలీస్ స్టేషన్ ను కోదాడ డిఎస్పి ఆర్. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. డీఎస్పీకి మునగాలసర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం ఎస్సై తేజస్విని సిబ్బందితో పరేడ్ చేయించారు. గౌరవ వందనం స్వీకరించారు.. పరేడ్ అనంతరం కిట్ ఇన్స్పెక్షన్ చేశారు. రికార్డులను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులు మంచిగా నిర్వహిస్తుండడంతో కానిస్టేబుల్ మమతను డిఎస్పి అభినందించారు. పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులను నిర్వహించాలని సూచించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా విధులను నిర్వర్తించాలన్నారు. మండల పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలపై నిఘ ఉంచాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.




నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జాన్ కానిస్టేబుల్స్ గట్టు నరేష్, రవి వర్మ, కళ్యాణ్, ప్రతాప్ రెడ్డి, సురేష్, మహిళా కానిస్టేబుల్ మమత, సాయి చందన పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

### - మండల వ్యవసాయ అధికారి వెంకన్న

**హాలియా,జూలై22(ప్రజా జ్యోతి):** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ తక్కువ నీటితో సాగు చేయగల పంటల వైపు దృష్టి సారించాలని అనుముల మండల వ్యవసాయ అధికారి ఎం.వెంకన్న సూచించారు. బుధవారం మండల పరిధిలోని పులిమామిడి శ్రీనాథపురం, పాలెం,చింతగూడెం గ్రామాలలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 232.6 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా కేవలం 100.6 మి మీ మాత్రమే కురిసి ఏకంగా 132 శాతంలోటు నమోదైందని తెలిపారు.నీటి వనరులు అడుగంటిన పరిస్థితుల్లో రైతులు పొదుపు మంత్రం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఒక ఎకరం వరి సాగు చేయడానికి అయ్యే నీటితో మూడు నుంచి నాలుగు



ఎకరాల్లో కందులు మినుములు జొన్నలు తెల్ల నువ్వులు ఆముదం కూరగాయలు సాగు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే నీటి లభ్యతను బట్టి సబ్సిడీతో కూడిన ఆయిల్ పామ్ సాగును చేపట్టి లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, రాము రైతులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టుపై భగ్గుమన్న కాంగ్రెస్

### - చింతలపాలెం, దొండపాడులో దిష్టిబొమ్మల దహనం

**చింతలపాలెం, జూలై 22 (ప్రజా జ్యోతి):** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చింతలపాలెం మండల కేంద్రంతో పాటు దొండపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. దిష్టిబొమ్మలను దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చింతలపాలెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో, దొండపాడు గ్రామంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెన్నకేశ వెంకయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. రాజకీయ కక్షసాధింపుతో రాహుల్ గాంధీపై అక్రమ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై వేధింపులను నిలిపివేసి ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని డిమాండ్ చేశారు. దొండపాడు సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్



గాంధీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాజకీయ ప్రతీకార చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాడు ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రంగాచారి, మండలంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.